# సిద్ధంపునగర్ కాలనీ

౩

## గుడిశెల రాజకీయం

ఇంక మా కేసుకి తిరుగులేదనీ, ఆ గుడిశెల వాళ్ళు చెప్పేది కూడా విన్నాక వాళ్ళను ఆ స్థలాల నుంచి బయటకు గెంటించడం ఖాయమనీ చెప్పాడతను.

మేమందరం ఆనందంగా ఇళ్ళకు వెళ్ళాం.

ఆ తరువాతి వారంలోనే గుడిశెల నాయకులు బోనులో నిలబడ్డారు. మేమంతా శెలవు పెట్టి కోర్టుకి వెళ్ళాం.

"మాదు కిష్టయ్యా! నువ్వూ ఇంకొంత మందీ కలిసి రెండు నెలల క్రితం ఇంకొకరి స్థలాల్లో గుడిశెలు కట్టుకున్నారట నిజమేనా?"

"రెణ్ణెల్ల కిందటేడ దొరా! మేమాడ గుడిశెలు గట్టి యాభై ఏండ్లయిపాయే"

మేము మాతోపాటు మా లాయరు కూడా అదిరి పడ్డాం.

"ఏమిటి? మీరా గుడిశెలు వేసి యాభై ఏళ్ళయిందా?"

"అవ్ దొరా! ఆ జమానాల నిజాందొర ఖుద్ ఆ జమీన్ మాకు నజరానా ఇచ్చిండన్నట్లు-"

"అంతా అబద్ధం! వాళ్ళు రెండు నెలల క్రితమే గుడిశెలు వేశారు" అరచాడు రంగారెడ్డి.

"సైలెన్స్! మధ్యలో అలా అరిచారంటే బయటకు గెంటిస్తాను" అన్నాడు మేజిస్ట్రేట్ కోపంగా.

మేము రంగారెడ్డిని బలవంతగా కూర్చోబెట్టేశాము.

"మీరు యాభై ఏళ్ళ నుంచీ అక్కడ గుడిశెలు వేసుకుని వున్నట్లు సాక్ష్యాధారాలేమయినా వున్నాయా?"

"సాక్ష్యమేమున్నది దొరా! ఆడుండేటోళ్ళందరూ ఖసంతోటి సాక్ష్యం జెప్పనికి తయారున్నరు-"

రెండు రోజుల్లో రెండు వందల మంది బోను ఎక్కి వాళ్ళు ఆ స్థలాల్లో యాభై ఏళ్ళ నుంచీ గుడిశెలు వేసుకుని వుంటున్నట్టు సాక్ష్యాలు చెప్పారు. ఆఖర్లో ఆ ఏరియా ఎమ్మెల్యే కూడా వాళ్ళంతా తరతరాల నుంచీ అక్కడే గుడిశెలు వేసుకుని వున్నట్టు సాక్ష్యం చెప్పాడు.

ఆ రోజు మా లాయర్ మాతో చెప్పేశాడు.

"మన రాజధానిలో ఎక్కడయినా గానీ ఇదే పద్ధతిలో భూముల కబ్జా [illegible]. గుడిశెలు వేసేస్తారు. వేశాక ఆ స్థలాల ఓనర్లు ఖాళీ చేయించడానికి కోర్టు కెక్కితే యాభై ఏళ్ళ నుంచీ అక్కడే గుడిశెలు వేసుకుని వున్నట్టు వాళ్ళ లేబర్‌తోనే సాక్ష్యాలు చెప్పిస్తారు.

వాళ్ళు కేవలం రెండు నెలల క్రితమే అక్కడకు వచ్చి గుడిశెలు వేసుకుని వున్నట్టు మనం కోర్టులో చెప్తాం కానీ మనకు ఎవరూ సాక్ష్యం వుండరు కదా! అంచేత కేస్ ఎప్పుడూ వాళ్ళే గెలుస్తుంటారు-"

ఆ తరువాత మరో రెండు నెలల్లో జడ్జిమెంట్ వచ్చింది.

"వాళ్ళు యాభై సంవత్సరాల నుంచీ ఆ స్థలాల్లో గుడిశెలు వేసుకుని వున్నట్టు సాక్ష్యాధారలతో ఋజువు కావడంవల్ల కేస్ కొట్టివేయడమైనది."

"ఇదన్యాయం!" అంటూ ఆవేశంగా అరిచాడు యాదగిరి.

అతనిని వెంటనే పోలీసులు బయటకు తోసేశారు.

మేమంతా దిగాలుపడి కోర్టు ఆవరణలోనే వున్న ఓ కాంటీన్లో 'టీ' తాగుతోంటే ఆ గుడిశెలు వేయించిన పాండూ దాదా మా దగ్గరకొచ్చాడు.

"ఏం తంబీ? ఏమాయే? సుధరాయించ్రినా లేక బడే కోర్ట్‌ల శకరాయిస్తరా?" అన్నాడు ఎగతాళిగా.

మాకు రక్తం ఉడికి పోయింది కానీ మధ్య తరగతి వాళ్ళం గనుక నోర్మూసుకుని వుండిపోయాం.

"ఏయ్ - ఇది గరీబోండ్ల రాజ్యంబే! మేమేంజేస్తే గదే కానూన్ అవుతది! మేమేం జెప్తే గదే ప్రభుత్వం జేస్తది. మేమెవళ్ళకు ఓట్లేస్తే వాండ్లే రాజ్యం జేస్తరు - సమ జైందా?" హేళనగా అడిగాడు.

మేము ఇళ్ళకు తిరిగి వచ్చేశాము.

అంతకు ముందు కేవలం మా కష్టార్జితమైన ఆ ఇళ్ళ స్థలాలు పోయాయన్న బాధ ఒక్కటే వుండేది.

ఇప్పుడు దానికి తోడు ఆ దాదాగాడు మమ్మల్ని అతి దారుణంగా ఫూల్స్‌ని చేయడం మరింత బాధ కలిగిస్తోంది.

చదువులేని వాడు విద్యావంతుల్ని ఫూల్స్ చేయడమే మన దేశంలో డెమొక్రసీ!

ఇంట్లో టి.వి. కార్యక్రమాలు మామూలు ప్రకారం ప్రజల్ని చీల్చి చెండాడుతున్నయ్. మరి కాసేపటి తరువాత హోమియోపతి డాక్టర్‌తో ఇంటర్‌వ్యూ ప్రారంభమైంది.

మామూలుగానే డాక్టర్ నేమీ మాట్లాడ నివ్వకుండా అన్నీ తనే మాట్లాడేస్తున్నాడు ఇంటర్వ్యూ చేసే వ్యక్తి.

డాక్టర్ మధ్యలో జొరబడడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు గానీ ఆ వ్యక్తి అతనికే మాత్రం సందు దొరకనీయడం లేదు. ఆఖర్లో ఆ వ్యక్తికి హఠాత్తుగా దగ్గు రావడంవల్ల ఆ సమయాన్ని డాక్టర్ చటుక్కున దొరకబుచ్చుకుని తను చెప్పదల్చుకున్న నాలుగు మాటలు శరవేగంతో చెప్పేశాడు.

"హోమియోపతి ప్రకృతి సహజమైన అతిముఖ్యమైన ప్రిన్సిపుల్ మీద పని చేస్తోంది. ముఖ్యంగా మన ప్రాచీన భారత వైద్య శాస్త్రానికి హోమియోపతి వైద్యం ఎంతో దగ్గరగా ఉంది. ఉదాహరణకు 'ఉష్ణం ఉష్ణేన శీతలం' అనేది మన ప్రాచీన వైద్య [illegible] సూత్రం. హోమియోపతి కూడా అదే సిద్ధాంతం ప్రకారం పని చేస్తుంది. అందుకే హోమియోపతి మందులు ముందు రోగి జబ్బుని మరింత పెంచి అప్పుడు దానిని తగ్గించేందుకు చర్య ప్రారంభిస్తుంది-"

నాకు ఆ మాటల్లో ఏదో గొప్ప మెసేజ్ కనిపించింది.

ఆ రూల్ మా ప్లాట్స్ గొడవకు కూడా వర్తిస్తుందనిపించింది.

అంటే అన్యాయాన్ని అన్యాయంతోనే ఎదుర్కోవాలి! అక్రమాన్ని అక్రమాలతోనే ఎదుర్కోవాలి! గూండాయిజాన్ని గూండాయిజంతోనే ఎదుర్కోవాలి.

అంతేకానీ తెల్లారి లేస్తే ఆ గూండాల దయాదాక్షిణ్యాల మీద బ్రతికే పోలీస్ సహాయం కోరగూడదు. ఎదుటి మనిషి ఎంత పెద్దమనిషి అన్న విషయం వదిలేసి వాడు తెచ్చుకున్న సాక్ష్యాధారాలకు విలువ ఇచ్చే కోర్ట్‌ల సహాయం తీసుకోకూడదు.

ఉదయం లేస్తూనే ఆవేశంగా వెళ్ళి శాయిరావ్‌ని నిద్ర లేపాను.

"వెంటనే మన వాళ్ళందర్నీ పిల్చుకురా! రాత్రి నాకు బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది. మన ప్లాట్స్‌లో

యర్రంశెట్టి శాయి

నుంచి ఆ గుడిసెల వాళ్ళను ఒక్క రోజులో లేపేద్దాం–'' అన్నాను.

పావు గంటలో అందరూ వేదిక దగ్గర గుమిగూడి పోయారు. నేను చాలా గర్వంగా నా ప్లాన్ వాళ్ళకు చెప్పాను.

''మనం చేయాల్సింది చాలా సింపుల్! శంకర్‌దాదా దగ్గర కెళ్ళి ఎంతో కొంత రేటు మాట్లాడి డబ్బు ఇచ్చేశామంటే మన ప్లాట్స్‌లోనుంచివాళ్ళందరినీదెబ్బకు ఖాళీ చేయిస్తాడు శంకర్‌దాదా!''

అందరికీ ఆ ఆలోచన నచ్చింది.

నిజానికి గూండాయిజాన్ని ప్రోత్సహించడం మాలో ఎవరికీ ఇష్టం లేదు కానీ మేము మా కష్టార్జితానికి నీళ్ళు వదులుకోకుండావుండాలంటే అంతకంటే గత్యంతరం లేదు.

అప్పటికప్పుడే తలో వెయ్యి రూపాయిలూ పోగుచేసి, ఆ మొత్తం తీసుకుని శంకర్ దాదా ఇంటికి చేరుకున్నాం. అప్పటికి ఫైవ్ పదవుతోంది.

అప్పుడే గుడంబాతో మొఖం కడుగుతున్నాడు శంకర్‌దాదా.

మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయాడు.

''ఏమ్ సంగతి – చాల్దినాలకొచ్చిన్రు?'' అన్నాడు మొఖం కడగగా మిగిలిన ద్రావకం త్రాగేస్తూ.

సంగతంతా చెప్పామతనికి.

కొద్ది క్షణాలు ఆలోచనలో పడ్డాడు శంకర్‌దాదా.

''ఆ ఏరియా దాదా ఎవరు? పాండూ దాదానా?'' అడిగాడు మమ్మల్ని.

''అవున్సార్''

''గట్లనా? ఆడయితే కొంచెం కిరికిరి కొడుకే'' మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

''మీరెంత డబ్బంటే అంత ఇచ్చేస్తాం సార్!'' అన్నాడు రంగారెడ్డి. ఆ మాటతో శంకర్‌దాదా మొఖం లోకి కళ వచ్చేసింది.

''అగో చెప్పక పోతిరి మల్ల! ఇంక మీ కేస్‌లో పుకట్‌గా పని జేయాలనుకుంటున్న! పైసలిస్తే కిరికిరేమున్నదివయ్యా? నిమిషాల్ల ఖాళీ జేయిపిస్త! సమజయిందా?''

''అయింది సార్!''

''ఎన్ని పైసలు తెచ్చిన్రు?''

''పది వేల్సార్''

''పదివేలా? పది వేలకు గినంటి ఖతర్‌నాక్ పనులెవళ్ళు జేస్తార్రయ్యా! పదిహేను వేలయినగానివుండాలె!''

మేము మారు మాట్లాడకుండా పదిహేను వేల రూపాయిలు అతని చేతిలో పెట్టాము.

అతను మావైపు ఆప్యాయంగా చూశాడు.

''ఇగో – ఇంక ఇండ్లకు పోయి బేఫికరుండండి! రేపీ ఫైవ్‌కల్లా మీ జాగాలన్నీ ఖాళీ అయిపోతై సమజయిందా?''

''అయింది సార్'' అన్నాడు యాదగిరి.

''అయితే ఇంక పొండ్రి''

మేమంతా కాలనీ కొచ్చేశాము.

మర్నాడు ఉదయం మేము మా ప్లాట్స్ దగ్గర కెళ్ళేసరికి సగం గుడిసెలు కనిపించలేదు.



## శాయితో ముఖాముఖి

'శేషోక్తపల్లి', ఖమ్మం

ప్ర: ఈ ఆధునిక కాలంలో తమ పిల్లలు జీన్స్, బ్యాగీలు వేయడాన్ని నేరంగా భావించే తల్లిదండ్రులపై మీ కామెంట్?

జ: ఆ తల్లిదండ్రులకు రెడీమేడ్ షాపుంటే నేరం కాదు.

శంకర్ అంమ్టె, ఆసీఫాబాద్

ప్ర: మీకే ప్రశ్నలు అంటే ఇష్టం?

జ: సొంత ఖర్చుతో దొంగపేర్లతో సెల్ఫ్ కొట్టుకుంటూ రాసుకునేవి కాక మిగతావన్నీ.

టి.నాగభూషణరావు, విజయవాడ

ప్ర: కేంద్రంలో ఖజానా ఖాళీ అని నేషనల్ ఫ్రంట్, రాష్ట్రంలో ఖజానా ఖాళీ అని రాష్ట్ర కాంగ్రెస్ అంటున్నారు. మన పరిస్థితి ఏమిటి?

జ: ఇంకేముంటుంది? మళ్ళీ ఖజానా నింపటమే.

తీగెలపల్లి శ్రీనివాసరావు, హుజూర్‌నగర్

ప్ర: ఈమధ్య ఓ భారీ సినిమాలో వున్నవాళ్ళను దోచి లేనివాళ్ళకు పెట్టడం తప్పు లేదని ఆ సినిమాలో చూపెట్టారు. అది చూసినవాళ్ళు ఆ దర్శకేంద్రుడి ఇంట్లో, ఆ హీరో ఇంట్లో పడి దోచుకుంటే అప్పుడు వారి గతి ఏమవుతుంది?

జ: జనం చూసినవన్నీ చేసినట్లయితే దేశం ఎప్పుడో నాశనమన్నా అయేది లేక బాగుపడినా పడేది.

డి.హరినాథ్, వరంగల్

ప్ర: అన్నా! గిట్ల రూటు మార్చినవు నీకేమన్న గిది న్యాయంగా వుందానే, జర చెప్పు...?

జ: అగో! పొలిటిక్స్‌ల పార్టీలు మారేటోళ్ళను గిట్లెప్పుడన్న సవాల్జేసినావ్? గిప్పుడు నన్ను అడగని కొచ్చినావ్?

రాజీరాజ్, పాతకోట

ప్ర: మీరు ఫుల్ టైమ్ రైటర్ కానిచో, ఏ వుద్యోగమిచ్చి ఏ డిపార్ట్‌మెంట్ మిమ్మల్ని దక్కించుకుందో తెలుపగలరు.

జ: రైల్వే జంక్షన్ నవల చదువుము.

జె.శ్యామసుందర్‌రావు, కే.సముద్రము

ప్ర: నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి ఎందుకని గురూజీ?

జ: ఎదుటివారిని మనం ఏం చేస్తున్నామో తెలీకుండా కన్‌ఫ్యూజ్ చేయడానికి.

పి.శ్రీరామచంద్రమూర్తి, గుంటూరు

ప్ర: ఏమిటి మీరు కూడా మన తెలుగు నెంబర్ వన్ రచయితల్లా స్టిల్స్ ఇస్తున్నారు?

జ: నెంబర్ వన్‌లో ఇంకా ఖాళీలున్నాయని తెలిసింది.

నాగపల్లి మహేష్, పాత మంచిర్యాల

ప్ర: ఆరు–తొమ్మిది అంటే ఏంటో చెప్తారూ? ప్లీజ్..

జ: అది తెలీని వాళ్ళకు చెప్పినా అర్థం కాదు బ్రదర్, వదిలేసి ఇంకేవయినా అంకెలు వెతుక్కోండి.

జె.సత్యనారాయణ, ఒంగోలు

ప్ర: మీరు ప్రధాని అయితే ఒక నెల రోజులలో మీ బాధ్యతలని ఎలా నిర్వహిస్తారు?

జ: మామూలే! పది తరాలకు సరిపడా సంపాదించేలా.

పొనకాల రాము, గుంటూరు

ప్ర: ఈమధ్య ఏ పత్రికలు చూసినా మీరే కనిపిస్తున్నారేమిటి?

జ: మీరు కేవలం నేను రాస్తున్న పత్రికలు మాత్రమే చదువుతున్నారని.

రెండో రోజు ఉదయానికి పూర్తిగా గుడిసెలన్నీ ఆనవాళ్లే కుండా లేచి పోయినయ్.

మాకళ్ళను మేమే నమ్మలేక పోయాం చాలా సేపు.

పోలీసుల వల్లా, కోర్టుల వల్లా కాని పని కేవలం ఓ గూండా వల్ల అయిందంటే నిజంగా మన రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో, మన రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఉన్నత స్థితిలో వుందో, మన రాష్ట్ర ప్రజలు ఎంత అదృష్టవంతులో – మాకు అర్థమయింది.

తిన్నగా అందరం శంకర్‌దాదా ఇంటికి చేరుకున్నాం.

''మళ్ళీ వచ్చిన్రేమి సంగతి? ఇంకెవళ్ళయినా ఖాళీ చేయకుండ మిగిల్నిన్రా?'' అడిగిండతను.

''లేద్సార్! అన్ని గుడిసెలూ లేచి పోయాయ్! మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలీడం లేదు'' అన్నాడు రంగారెడ్డి.

''అరే – నీయవ్వ – దాన్దేమున్నది భాయ్! ఒక జాగాల వున్నోళ్ళం! మంచిగ ఒకరి గురించి ఒకళ్ళు సహాయం చేసుకోవాలె! ఏం జెప్తున్నా! గట్లనేజరవచ్చే ఎలక్షన్ల గురించి గూడా ఖ్యాల్ తోటుండండి! నేనే ఎం.పి.గా ఈ ఏరియాకి నిలబడుతున్నా–''

అందరం అతనికే ఓట్లువేస్తామని ప్రామిస్ చేసి అక్కడి నుంచి మా కాలనీ వైపు బయల్దేరాము ఆనందంగా!

వచ్చే వారం
ఉత్తమ సాహిత్యం
జిందాబాద్